# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

శనివారం
4 అక్టోబర్ 2025


# దసరా కానుకగా రోడ్లు మంజూరు

### మంజూరి చేయించిన మైనంపల్లి హనుమంతరావు ఘనంగా సన్మానం



**అల్వాల్, అక్టోబర్ 3( నినాదం)** అల్వాల్ సర్కిల్ బి పి ఆర్ గార్డెన్ నుండి ఎస్ ఎన్ రెడ్డి నగర్ కాలనీ వరకు నాలుగున్నర కోట్లతో సీసీ రోడ్డకు నిధులు మంజూరి చేయించిన మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డైనమిక్ లీడర్ మైనంపల్లి హనుమంతరావు. కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ కు అల్వాల్ హిట్స్ పంచశీల కాలనీ కమ్యూనిటీ హాల్ లో వివిధ కాలనీ సంక్షేమ సంగం వారు ఘనంగా సన్మానమించారు. వి బి ఆర్ గార్డెన్ నుండి ఎస్ఎన్ రెడ్డి నగర్ కాలనీకి హై టెన్షన్ రోడ్డు వెంబడి వెళ్లాలంటే రోడ్డంతా గుంతలు గుంతలు అయి ప్రజలకు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు వర్షం వస్తే మరీ ఇబ్బంది అవుతున్నది . వివిధ కాలనీల కమిటీల సంక్షేమ సంఘం వినతి మేరకు మచ్చ బొల్లారం కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ అహర్నిశల కృషిచేసి మైనంపల్లి హనుమంతరావు సహకారంతోప్రభుత్వం తెలిపి

రోడ్లకు నిధులు మంజూరు చేయించిన మాజీ ఎమ్మెల్యే సీనియర్ నాయకుడు మైనంపల్లి హనుమంతరావు వివిధ కాలనీ సంక్షేమం సంఘం వారు కృతజ్ఞతలు తెలిపారు.అతి తొందరలో రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలని అధికారులకు తెలిపారు. వి బి ఆర్ గార్డెన్ నుండి

ఎస్ఎన్ రెడ్డి నగర్ కాలనీ వరకు హై టెన్షన్ వైర్ రోడ్డును సుమారు నాలుగున్నర కోట్లు నిధులు మంజూరు చేయించారు. నిధులు మంజూరు చేయించిన మైనంపల్లి హనుమంతరావు కు వివిధ కాలనీవాసులో కమిటీగా ఏర్పడి మైనంపల్లి హనుమంతరావుకు అల్వాల్ హిల్స్ కమ్యూనిటీ హాల్

సమావేశం ఏర్పాటు కమిటీల నాయకులు అందరూ గౌరవనీయులు మైనంపల్లి హనుమంతరావు కు కార్పొరేటర్ జితేందర్ నాథ్ ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీల నాయకులు మరియు అల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు




## స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ(ఎం) సత్తా చాటాలి

### పార్టీ బలంగా ఉన్న స్థానాల్లో పోటీ..

### బిజెపిని ఓడించేవిధంగా రాజకీయ ప్రణాళికలు

### సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్3(నినాదం):** స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ(ఎం) సత్తా చాటాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ పిలుపునిచ్చారు. స్థానిక మంచికంటి భవన్లో రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఐ(ఎం) బలంగా ఉన్న స్థానాల్లో పోటీ చేస్తుందని తెలిపారు. పార్టీ విధానం ప్రజల్లోకి తీసుకెళ్ల డానికి ఎన్నికలు సాధనంగా ఉపయోగించుకోవాలని అన్నారు.స్తానిక ఎన్నికలో గ్రామాల అభివృద్ధికి అంకితమై పని చేస్తున్న సిపిఎం కు ఓటు వేసే విధంగా ప్రజలను చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు.పార్టీ రాజకీయ విధానానికి లోబడి ఎన్నికల ఎత్తుగడలు ఉండాలని అన్నారు. స్థానిక ఎన్నికల్లో బీజేపీని ఓడించే విధంగా రాజకీయ కృషి ఉండాలని అన్నారు. బలమైన స్థానాలు అన్నింటిలో సిపిఎం పోటీ చేస్తుందని,ప్రతి మండలంలో ప్రాతినిధ్యం ఉంటుందని తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ జె రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య ఎం బి నర్సారెడ్డి కారం పుల్లయ్య కే బ్రహ్మచారి లిక్కి బాలరాజు అన్నవరపు సత్యనారాయణ రేపాకుల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్ ఎస్ ఏ నబీ గడ్డం స్వామి వంశీ వీర్ల రమేష్ మోరంపూడి శ్రీనివాస్ చిలకమ్మ గంగ నరేష్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు .



## దసరా సందర్భంగా రావణ దహనం

**అల్వాల్, అక్టోబర్ 3( నినాదం):** దసరా సందర్భంగా మచ్చ బొల్లారం ఎమ్ జి నగర్ లో దసరా సందర్భంగా రావణ దహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిసర ప్రాంతాల నుంచి ప్రజలు వీక్షించేందుకు తరలివచ్చారు ఈ కార్యక్రమంలో సర్వేశ్ యాదవ్, రాజయ్య ,రాజేష్ ,కమిటీ సభ్యులు పాల్గొన్నారు



## శ్రీ తుల్జామాత ఆలయంలో ప్రత్యేక పూజలు

**మహేశ్వరం, అక్టోబర్ 3 ( నినాదం న్యూస్):** చౌహాన్ ఫ్యామిలీ వారి శ్రీ తుల్జామాత ఆలయంలో ప్రత్యేక పూజలు దసరా పండుగ సందర్భంగా స్థానిక భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో ముఖ్య అతిధులు హాజరైన భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదుచౌహాన్ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పూజా కార్యక్రమంలో స్థానిక భక్తులు కుటుంబ సభ్యులు బంధువుల మిత్రులు అభిమానులు స్నేహితులు బంధువులు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రజలందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు

**మహేశ్వరం అక్టోబర్ 3( నినాదం న్యూస్):** విజయదశమి పర్వదినం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదుచౌహాన్, టిపిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్ సందేశం ఇచ్చారు. రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం మైసిగండి గ్రామపంచాయతీ పరిధిలో మీడియాతో మాట్లాడిన ఆయన దసరా పండుగ చెడుపై మంచి సాధించిన విజయాన్ని గుర్తు చేస్తుంది. దుర్గాదేవి ఆశీస్సులతో ప్రతి ఇంటిలో ఆనందం, శాంతి, ఐశ్వర్యం నింపాలని కోరుకుంటున్నాను. ప్రజల జీవితాల్లో కొత్త విజయాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన సేవా సంఘం ఆర్గనైజేషన్ సెక్రటరీ జటోవాత్ జోహార్ లాల్ నాయక్, రామావత్ పాండు నాయక్, రామావత్ అమృనాయక్, దేవ్ సింగ్ జాదవ్, సభావాట్ సక్రీరీ సొమ్లు నాయక్, సబావట్ శారద యాదగిరి చౌహన్, భారత్ గోర్ బంజారా సేవా సమితి రాష్ట్ర మీడియా అధ్యక్షులు జర్నలిస్ట్ సింగ్, అభిమానులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయ నగర్‌లో ఘనంగా దేవీ నవరాత్రుల ఉత్సవాలు





### ముఖ్య అతిథిగా పుప్పాల భాస్కర్

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 3 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 సూరారం డివిజన్ మార్కండేయ నగర్ వెల్ఫేర్ అధ్యక్షులు నవీన్, భవాని, స్వామి ప్రతి ఏటా నిర్వహించిన విధంగా అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించే దేవీ నవరాత్రుల ఉత్సవాలు ఈ ఏడాది కూడా అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఉత్సవ మండపానికి బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పుప్పాల భాస్కర్ మాట్లాడుతూ, “గత 22 ఏళ్లుగా మార్కండేయ నగర్‌లో ప్రజల భాగస్వామ్యంతో ఎంతో భక్తి శ్రద్ధలతో ఈ ఉత్సవాలను నిర్వహించడం నిజంగా అభినందనీయమైన విషయం అన్నారు. ఈ ఉత్సవాలు మన సాంప్రదాయాలను కాపాడే దిశగా, సమాజంలో ఐక్యతను పెంపొందించే దిశగా పెద్ద పునాది వేస్తున్నాయి. అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితంలో ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సుఖశాంతులు నిండాలని మనసారా కోరుకుంటున్నాను” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ నాయకులు కృష్ణ గారు, దళిత సంఘాల నాయకులు ప్రశాంత్ గారు, సీనియర్ నాయకులు తాటి రవికుమార్ గారు, డేవిడ్ గారు తదితరులు పాల్గొన్నారు. స్థానిక బస్తీవాసులు కూడా అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీర్వాదం పొందారు. భక్తజన సమూహంతో నిండిన ఈ ఉత్సవ మండపం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించి ప్రాంతమంతా ఉత్సాహభరితంగా మారింది. స్థానికుల సహకారంతో ప్రతి ఏడాది జరిగే ఈ దేవీ నవరాత్రుల ఉత్సవాలు ఇప్పుడు మార్కండేయ నగర్‌కు ప్రత్యేక గుర్తింపుగా నిలుస్తున్నాయని వివరించారు.



## గృహప్రవేశంలో హాజరైన భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదుచౌహాన్

**మహేశ్వరం, అక్టోబర్ 3 (నినాదం న్యూస్):** నేటి ఆధునిక ప్రపంచంలో దూరాలోచనకు దూరంగా ఉండి నిత్య జీవితంలో ఆధ్యాత్మికతను అలవరచుకొని భగవంతుని చేరువ కావాలని భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదుచౌహాన్ అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం మైసిగండి గ్రామపంచాయతీ పరిధిలోని ప్రధాన రహదారి పై యజమాని జాటోవాత్ మోహన్ నాయక్ నూతన గృహం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదుచౌహాన్, తెలంగాణ రాష్ట్ర గిరిజన సేవా సంఘం ఆర్గనైజేషన్ సెక్రెటరీ జటావత్ జవహర్ లాల్ నాయక్ తెలంగాణ రాష్ట్ర జర్నలిస్ట్ సింగ్, కాలనీ పెద్దలు నాయకుల అధికారులు సిబ్బంది కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. నేటి సమాజంలో ఆధ్యాత్మికతను చేరువ కావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కష్టపడే తత్వం ఉండి మంచి మనసుతో ముందుకు రావాలని అన్నారు. స్థానిక సమస్యలు ఏమన్న ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు చైర్మన్ కోరారు. ఈ కార్యక్రమంలో నేనవాత్ గోపాల్ నాయక్, స్థానికులు నాయకులు, స్నేహితులు బంధువులు కుటుంబ సభ్యులు కార్యకర్తలు అభిమానులు సభ్యులు యువకులు కాలనీ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆసక్తికరంగా మండల పోరు

### మంత్రి ఇలాకాలో వార్ వన్ సైడ్ అయినా.?

**కోదాడ,ఆగస్టు 12 (నినాదం): ప్రభుత్వం ముందుగా నిర్వహించనున్న మండల, జిల్లా పరిషత్ ఎన్నికలు ఈసారి రసవత్తరంగా మారనున్నాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పూర్తి స్థాయిలో సీట్లు గెలుచుకొని తమ సత్తా చాటాలని చూస్తుంది. అందుకు హుజూర్ నగర్ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తన నియోజకవర్గంతో పాటు కోదాడ నియోజకవర్గం పరిధిలోనూ మొత్తం సీట్లు కైవసం చేసుకొని వార్ వన్ సైడ్ చేయాలని చూస్తున్నారు.**



ఇప్పటికే ప్రతి సమావేశాల్లోనూ కార్యకర్తలకు, నాయకులకు దిశానిర్దేశం చేస్తున్నారు.ఇక బీఆర్ఎస్ నాయకులు కూడా. తగ్గేదేలేదు అని అంటున్నప్పటికీ హుజూర్ నగర్ నియోజకవర్గానికి ఇన్చార్జీని కూడా నియమించలేకుంది. దీంతో కార్యకర్తల్లో ఉత్సాహం ఉన్నా నడిపించే నాయకుడు లేక డీలా పడిపోతున్నారు. కోదాడ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జిగా మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ ఉండడంతో ఆయన సారథ్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీకి ధీటుగా ఎన్నికలు నిలబడేందుకు పలువురు ఆశావాహులు సన్నద్ధమవుతున్నారు. ఇక బీజేపీలో నాయకత్వ లోపం తీవ్రంగా ఉంది. మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి బీజేపీలోకి వెళ్లిన నాటినుండి హుజూర్నగర్ నియోజకవర్గ ప్రజలకు దూరం అయ్యారు. ఈ పార్టీ ప్రభావంకూడా అంతంత మాత్రమే. కోదాడలో కూడా బిజెపి పరిస్థితి అంతంతమాత్రంగానే ఉంది. ఇక్కడ సరేనా నాయకత్వం లేకపోవడం వర్గ విభేదాలు ఎక్కువగా ఉండడంతో కార్యకర్తలు అయోమయానికి గురవాల్సిన పరిస్థితి.రెండు నియోజకవర్గాల్లోనూ సీపీఐ(ఎం), సీపీఐకి అనేక గ్రామాల్లో పట్టు ఉంది. వీరి పాత్ర ఎన్నికల్లో కీలకం కానుంది.

**ప్రతిష్టాత్మకంగా పార్టీలకు స్థానిక ఎన్నికలు...**

రెండు నియోజకవర్గాల్లో 13 మండలాలు, మూడు మున్సిపాలిటీలు ఉన్నాయి. గత ఎన్నికల్లో పాలకవీడు, మేళ్లచెరువు, గరిడేపల్లి, మునగాల మండలాల్లో కాంగ్రెస్ గెలిచింది. అనంతరం గరిడేపల్లి, మనగాల హుజూర్నగోర్ మండలాల అధ్యక్షులు ప్రస్తుతం తిరిగి కాంగ్రెస్ లోకి వచ్చారు. మిగిలిన మండలాల్లో బిఆర్ఎస్ గెలిచిన ఎంపీపీలు, జెడ్పిటిసిలు చాలామంది కాంగ్రెస్ లోకివచ్చారు. ప్రస్తుత రాజకీయాల సమీకరణలు పరిశీలిస్తే కాంగ్రెస్ అధికారంలో ఉండి పలుసంక్షేమ కార్యక్రమాలు, పథకాలు అమలు చేయడం,10 ఏళ్లుగా పడావు పడివున్న హుజూర్నగర్ రామస్వామి గట్టు వద్ద ఇండ్లను పూర్తి చేస్తున్నారు. కొత్తగా ఎత్తిపోతల పథకాలు, రహదారులు నిర్మించడం ఐటిఐ కళాశాల,ఇంటిగ్రేటెడ్ స్కూల్, బీఈడీ కాలేజీ, హాస్పటల్లో కొన్ని మౌలిక వసతులకు మంత్రి ఉత్తమ్ శ్రీకారం చుట్టారు. కోదాడలో గడిచిన ఏడదన్నర కాలంలోనే సుమారు 871 కోట్ల రూపాయలతో అనేక అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రారంభించారు. నూతన బ్రిడ్జిలు కలబత్తుల నిర్మాణం బీటీ రోడ్లు, రెడ్లకుంట ఎత్తిపోతల పథకం మంజూరు ఉత్తం పద్మావతి ఎత్తిపోతల పథకం ఆధునికరణ పునరుద్ధరణ, కోదాడ మున్సిపాలిటీ యందు వివిధ మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు మంజూరు, నియోజకవర్గ వ్యాప్తంగా ఎంపిక చేయబడినటువంటి ప్రాంతాలలో రోడ్లు మంజూరు రోడ్ల వెడల్పు పట్టణంలోని వంద పడకల ఆసుపత్రి సిటీ స్కాన్ మిషనరీ మంజూరు చేయడం తోపాటు అనేక కార్యక్రమాలను ఎమ్మెల్యే చేపట్టారు. ఇటీవలే కోదాడకు జవహర్ నవోదయ విద్యాలయం మంజూరు కావడంతో ప్రజలు హర్షిస్తున్నారు.భవిష్యత్తులో కూడా మరిన్ని కార్యక్రమాలను చేపట్టేందుకు సిద్ధమయ్యారు. అభివృద్ధి కార్యక్రమాలు ప్రధాన అజెండాగా అధికార పార్టీ స్థానిక సంస్థలలో ప్రజల ముందుకు వెళ్ళనుంది. అధికార పార్టీ తప్పులను ఎత్తి చూపి, పార్టీ వ్యతిరేకతను అవకాశంగా మలుచుకొని ప్రధాన పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజల ముందుకు రానున్నాయి.. స్థానిక సంస్థల ఎన్నికలు అన్ని పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న నేపథ్యంలో మండల పోరు ఆసక్తిగా మారనుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## 5న ఎస్ఆర్ఎస్పీ ముంపు, వరద బాధితుల సమావేశం

### నవీపేట్ లోని రఘుపతి రెడ్డి కల్యాణ మండపంలో

### వరద వాస్తవాలు, కార్యాచరణకై చర్చ

**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 3 (నినాదం):** శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు (ఎస్ఆర్ఎస్పి) పైన ముంపు, వరదకు కారణాలపై చర్చించి, సమస్యను శాశ్వతంగా పరిష్కారం చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేసేందుకు బాధిత గ్రామాలు, రైతులు స్వచందంగా కదిలి రావాలని న్యాయవాది బి.మనోహర్ (మాజీ డీఎస్పి) శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఆదివారం (ఈనెల 5న ) నవీపేట్ మండల కేద్రంలోని రఘుపతి రెడ్డి కళ్యాణ మండపంలో మధ్యాహ్నం 2 గంటలకు సమావేశం ఉంటుంది. ఈ సమావేశంలో బోధన్, ముదోల్, ఆర్మూర్, నిర్మల్, బాన్సువాడ నియోజకవర్గంలోని వరద ముంపు గ్రామాల ప్రజలు, రైతులు రావాలని కోరారు. ముఖ్యంగా ఎస్ఆర్ఎస్పి ప్రాజెక్టుపైన ఉన్న గ్రామాలు, పంట పొలాలు ఎప్పుడులేని విధంగా ముంపునకు గురి అవుతున్నాయి. దీనిపై కారణాలను విశ్లేషణ చేసి సమస్య పరిష్కారానికి ఒక చర్చ చేయాలని కోరారు. వాస్తవాలను గుర్తించి ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేద్దామని కోరారు. ఆ తర్వాత ప్రజా ప్రతినిధులు, అధికారులకు వాస్తవాలను తెలియజేస్తూ వినతి పత్రాలు ఇవ్వాలని అన్నారు. అందుకు వరద ముంపు బాధిత గ్రామాల ప్రజలు, రైతులు స్వచందంగా తరలి రావాలని కోరారు.

**నష్ట పరిహారం కోరడం హక్కు..**

ఎప్పుడులేని విధంగా వరద రావడం, ముంపునకు గురి కావడం జరుగుతుంది. ఇలాంటి సమయంలో బాధితులు నష్ట పరిహారం కోరడం మన హక్కు. అలాగే ఇలాంటివి జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై ప్రభుత్వాన్ని కోరాలి. అయితే దీనిపై కొన్ని స్థానికంగా జరిగిన తప్పిదలను గుర్తించడం జరిగింది. వీటిపై చర్చించి వాస్తవాలను ప్రజా ప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకువెళ్లాల్సిన అవసరం ఉందని మనోహర్ తెలిపారు. కాబట్టి ప్రతి ఒక్కరు సమావేశానికి హాజరై చర్చించాలని కోరారు.



## ఘనంగా మహాత్మాగాంధీ 156వ జయంతి

**వికారాబాద్, అక్టోబర్ 3(నినాదం):** స్వతంత్ర సమరయోధుడు జాతిపిత మహాత్మాగాంధీ 156 జయంతిని జిల్లా వ్యాప్తంగా గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భం గా పలువురు వక్తలు మాట్లాడుతూ మహాత్మాగాంధీ దేశానికి చేసిన సేవలను, త్యాగాలను, సంస్కరణలను కొనియడారు. అహింస, శాంతికి చిన్హహమైన గాంధీ సేవలు చిరస్మరనణీయమని అన్నారు. స్వాతంత్ర పోరాటంలో ఆయన అంధించిన ఉద్యమ స్ఫూర్తి చరిత్ర లో చిరస్థాయిగా నిలిచిందని చెప్పారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

శనివారం
4 అక్టోబర్ 2025




## కలెక్టర్ కార్యాలయాల సముదాయంలో గాంధీ జయంతి వేడుకలు

**వేములవాడ, అక్టోబర్ 03(నినాదం):** జాతిపిత, మహాత్మాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయాల సముదాయంలో గాంధీజీ చిత్రపటానికి అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ సేవలను కొనియాడారు. ఆ మహనీయుడి బాటలో ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి తహసిల్దార్ జయంత్ కుమార్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అహింస ద్వారానే దేశానికి బ్రిటీష్ పాలన నుండి విముక్తి కల్పించిన గాంధీ

**సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**




**కరీంనగర్, అక్టోబర్ 3(నినాదం):** జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి కోతిరాంపూర్ లో ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, కేవలం అహింస ద్వారానే దేశానికి బ్రిటీష్ పాలన నుండి విముక్తి కల్పించి స్వాతంత్రం సాధించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు,అలాగే ఆయన స్ఫూర్తిగా దేశ ప్రజలంతా సత్యం అహింస మార్గంలో నడవాలని నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. సాయంత్రం మార్క్ ఫెడ్ గ్రౌండ్ లో రాంలీలా కార్యక్రమం లో భాగంగా రావణాసురుని వధ కు బాణం వేసి రవాణా దహనం ప్రారంభించారు. అనంతరం విజయ దశమి సందర్భంగా రేకుర్తి పెంటకమ్మ చెరువు వద్ద ఏర్పాటు, చేసిన రావణ దహనం కార్యక్రమంలో సుడా చైర్మన్ పాల్గొన్నారు.



## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**జమ్మికుంట, అక్టోబర్ 3 (నినాదం):** జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆదేశాల మేరకు మేనేజర్ రాజిరెడ్డి ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంగ్లేయుల పాలననుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు మహాత్మా గాంధీజీ అని, ప్రజలు అతన్ని మహాత్ముడని, జాతిపిత అని గౌరవిస్తారన్నారు. సత్యము, అహింసలు గాంధీ నమ్మే సిద్ధాంత మూలాలు అని, ఆయన పూర్తి పేరు మోహన్ దాస్ కరంచంద్ గాంధీ అని, ఆయన సహాయ నిరాకరణ, సత్యాగ్రహము అతని ఆయుధాలన్నారు. కొల్లాయి కట్టి, చేత కర్రబట్టి, నూలు వడకి, మురికివాడలు శుభ్రం చేసి, అన్ని మతాలూ, కులాలూ ఒకటే అని చాటీన మహోన్నతమైన వ్యక్తి గాంధీజీ అని ఆయన తెలిపారు. ఆయన చూపిన అడుగుజాడల్లో నేటి యువత ఆదర్శంగా తీసుకొని నడవాలన్నారు. ఆయన వెంట మున్సిపల్ అధికారులు సి అ భాస్కర్, సానిటరి ఇన్స్పెక్టర్ సదానందం, వాసవి క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు అయితు రమేష్ గుడివాడ వెంకట సతీష్ ఆర్య వైశ్య నాయకులు రావికంటి సురేందర్ , నర్సన్న , శ్రీనివాస్ , సమ్మయ్య , రాజభాస్కర్, పలువురు పాల్గొన్నారు.

## మహాత్ముడి కృషి వలనే స్వాతంత్ర్యం సిద్ధించింది



**కరీంనగర్, అక్టోబర్ 3(నినాదం):** మహాత్మా గాంధీ 156 వ జయంతి సందర్బంగా నగరం లోని గాంధీ రోడ్ లోని గాంధీ అతి పెద్ద విగ్రహనికి జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ మహమ్మద్ తాజోద్దీన్ ఎస్సీ బీసీ మైనారిటీ నాయకుల ఆధ్వర్యంలో పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది అనంతరం మాట్లాడుతూ, మహాత్మా గాంధీ ప్రపంచంలోనె అతి పెద్ద మేధావి వారి కృషి వలనే మనకు స్వతంత్రం వచ్చినది ఎస్సీ, బీసీ మైనారిటీ నాయకులు వెంట్టా ఉండి తెల్ల దొరలను తర్మి కొట్టి స్వాతంత్రం తెచ్చినారు మనము స్వేచ్ఛగా ఉన్నాము అంట్టే వారి కృషి వలనే ఈరోజు కుడా కొందరు దేశ ద్రోహులు వారిని చంపినా వాడిని మంచి మనిషిగా చిత్రికరిస్తున్నారు గాంధీని వెతిరేకముగా పని చేస్తున్న దేశ ద్రోహులు తెల్ల వాళ్ళు చెప్పులు మోసేవాళ్ళు, బ్రోకర్లు స్వాతంత్రం ఉద్యమం అప్పుడు కొన్ని కిలోమీటర్ల దూరంలో దాగి ఉండి గాంధీ చెడు కోరుకునేవారు తెల్ల వాళ్ళ తోత్తులు ఉద్యమానకి సంబంధం లేని వాళ్ళు మేము కుడా ఉద్యమకారుల మని చెప్పుకోవటం చాలా సిగ్గు చేటు ఈ మధ్య కాలంలొ కొందరి దేశ ద్రోహుల ఫోటోలను, ఉద్యమా కారుల ఫోటోల మధ్య పెట్టి వీరు కుడా స్వతంత్ర ఉద్యమంలో ఉన్నారు అని అబద్ధం ఆడుతూ, రాబోఏ కొత్త తరానికి తప్పు దోవ్వ పట్టుస్తూ అస్సలు ఉద్యమ కారుల ఆత్మ క్షోభించే విధంగా కుళ్ళు రాజకీయాలు చేస్తున్న హిందూ ముస్లింల మధ్య రక్త పాతం చేస్తున్న ద్రోహులని నమ్మవద్దు అని మనమందరం మనకు స్వేచ్ఛ స్వతంత్రం ఇచ్చిన మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడువాలని నమస్కారం పెడుతూ కోరుచున్నాను ఈ కార్యక్రమంలొ కాంగ్రెస్ మైనారిటీ కాంగ్రెస్ నాయకులు నేహాల్ అహ్మద్ దికొండ శేఖర్ ఎండీ చాంద్ నాగ ప్రసాద్ జీడీ రమేష్ ఆమెర్ ఎండి బషీర్ అబ్దుల్ బారీ అనిల్ ఖాజా ఎండీ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# అందరి బంధువు ఉదయ్ నందన్ రెడ్డి

**"పాడి"నివాసంలో ఘనంగా దసరా వేడుకలు...**

**భారీగా హాజరైన విద్యార్థులు వారి తల్లిదండ్రులు...**

**ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన యప్ టీవీ అధినేత**





**జమ్మికుంట, అక్టోబర్ 3 (నినాదం):** వీణవంక మండల కేంద్రానికి చెందిన యాప్ టీవీ అధినేత పాడి ఉదయ్ నందన్ రెడ్డి నివాసంలో దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఉదయ్ నందన్ రెడ్డి నివాసంలో వేద పండితులు సతీష్ శర్మ ఆధ్వర్యంలో షమీ వృక్షాన్ని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి టూరిటో విద్యార్థులు వారి తల్లిదండ్రులు గ్రామస్తులు భారీ సంఖ్యలో హాజరై దసరా వేడుకలను తిలకించారు. అనంతరం జమ్మి ఆకులను ఒకరికి ఒకరు పంచుకుంటూ ఆప్యాయ అలింగనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఉదయ్ నందన్ రెడ్డి మాట్లాడుతూ, చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమి అని ఇలాంటి విజయదశమి రోజు తన నివాసంలో ఏర్పాటు చేసిన షమీ పూజలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆయన దసరా శుభాకాంక్షలు తెలిపారు. నియోజక వర్గ ప్రజలు అమ్మవారి ఆశీస్సులతో సుఖ సంతోషా లతో ఉండాలని రైతులకు పంటలు పండాలని సకాలంలో వర్షాలు కురిసి రాష్ట్ర సమృద్ధిగా ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో విద్యార్థులు ఐఐటి డాక్టర్లు కలెక్టర్లు వివిధ రంగాల్లో ఉద్యోగాలు సాధించాలంటే విద్యార్థులకు చిన్నప్పటినుండి మెరుగైన విద్య అవసరం ఉందని ఇందుకోసం త్వరలోనే విద్యార్థులకు ఆన్లైన్ కోచింగ్ సెంటర్ ను ఉచితంగా ఏర్పాటు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

**ఇంటికి దీపం ఆడపిల్లలు...**

విద్యతో ఏదైనా సాధించవచ్చునని ప్రతి ఇంటికి ఒక ఆడపిల్ల ఉన్నత చదువుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతి కుటుంబం నుండి ఒక అమ్మాయి గాని ఒక అబ్బాయి ఉన్నత చదువులు చదివితే ఆ కుటుంబానికి అండగా ఉంటారని చదువును మించిన సంపద లేదని కష్టపడి చదువుకునే వారికి తాను అండగా ఉంటానని నిరుపేద కుటుంబాలకు స్కాలర్షిప్లు అందిస్తూ వారికి తన వంతు సహాయ సహకారాలు చేస్తున్నానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో నిరుపేద విద్యార్థులకు వారు చదువుకోడానికి తను సాయి శక్తులకు కృషి చేస్తానని ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అని అదే తన అభిమతం అని తెలిపారు. ఇప్పటికే తన స్థాపించిన సంస్థల ద్వారా ఎంతో మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రతి మహిళా సంపాదన ఆ ఇంటికి వెలుగునిస్తుందని ఆయన తెలిపారు.

**అందరి బంధు వు మనసున్న మారాజు...**

అడగండే అమ్మయి నా అన్నం పెట్టదని అలాంటిది మా పిల్లల చదువు కొరకు మేము అడగకుండానే లక్షలాది రూపాయలను మా పిల్లల చదువుకొస్తుంది చూస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్న మనసున్న మారాజు అందరి బంధువు ఉదయ్ నందన్ రెడ్డి అని వీణవంక గ్రామస్తులు విద్యార్థులు ఈ సందర్భంగా తెలిపారు. ఉదయ్ నందన్ రెడ్డి తన రైతుబంధు నిధులను కూడా డాక్టర్లు చదువుకున్న విద్యార్థులకు అందించి తన మానవత్వాన్ని చాటుకుంటున్నాడని అంతేకాకుండా ఎంతో మంది విద్యార్థులకు ప్రతి సంవత్సరం స్కాలర్షిప్ రూపేనా లక్షలాది రూపాయలు అందించి వారికి బాసటగా నిలుస్తున్న దేవుడు అని వారు కొనియాడారు. ఎలాంటి స్వార్థం లేకుండా నిస్వార్థంగా సేవ చేస్తున్న ఉదయ్ నందన్ రెడ్డి నిండు నూరేళ్లు చల్లగా జీవించాలని ఆయన కుటుంబం పై ఆ దేవుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని వారు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో వీణవంక మాజీ జెడ్పిటిసి దసారపు ప్రభాకర్, వెన్నంపల్లి నారాయణ, ఆయిత బాబాన్న, అల్లంకి నాగన్న, సమ్మిరెడ్డి, మంతెన శ్రీధర్, సమిండ్ల చిట్టి, అమృత ప్రభాకర్, వేణు సందీప్, కూచనపెల్లి సాంబయ్య, మోటం వెంకటేష్, విష్ణు, కుమార్, దాసారపు సమ్మయ్య, రాజు, అశోక్, రాజేష్, తాళ్ల పెల్లి నాగరాజ్, తాటికొండ శివకుమార్, నీల సుదర్శన్, రాజయ్య, తాళ్ల పెల్లి కుమారస్వామి, తోట్ల రాకేష్, సిరిగిరి శేఖర్, పస్తాం కుమార్, రెడ్డిరాజుల భాస్కర్, పోచయ్య,వీణవంక గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## జాగృతి జిల్లా నూతన అధ్యక్షుడిగా గుంజపడుగు హరిప్రసాద్

**కరీంనగర్, అక్టోబర్ 3(నినాదం):** జిల్లాలో జాగృతి బలోపేతంలో భాగంగా కరీంనగర్ జిల్లా జాగృతి అధ్యక్షుడిగా జిల్లా కేంద్రానికి చెందిన గుంజపడుగు హరిప్రసాద్ ను జిల్లా నూతన అధ్యక్షుడిగా నియామక ఉత్తర్వులను జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విడుదల చేయడం జరిగింది. ఈ నియామకం వెంటనే అమల్లోకి వస్తుందని నియామక ఉత్తర్వులలో పేర్కొనడం జరిగింది. కరీంనగర్ జిల్లాలో జాగృతి బలోపేతం చేయాలని అలాగే బిసి ఉద్యమాన్ని సైతం ముందుకు తీసుకెళ్లాలని జాగృతి చేపట్టే సాంస్కృతిక సాంప్రదాయాల పరిరక్షణ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తూ, జిల్లాలో జాగృతిని బలోపేతం చేయాలని సూచించడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ, జాగృతి అధ్యక్షురాలు కవిత నామీద ఎంతో నమ్మకంతో జిల్లా జాగృతి అధ్యక్షుడిగా నియమించారు వారి నమ్మకానికి అనుగుణంగా కరీంనగర్ జిల్లాలో జాగృతి బలోపేతం కోసం జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించేటువంటి బిసి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడం తో పాటు కవిత నాయకత్వంలో ఇచ్చే ప్రతి సూచనలను సలహాలను పాటిస్తూ కరీంనగర్ జిల్లాలో నాయకులందరినీ కలుపుకొని జాగృతి బలోపేతానికి కృషి చేస్తానని నన్ను జిల్లా అధ్యక్షుడిగా నియమించిన కవిత నా నియమకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు.

## స్వతంత్ర పోరాటంలో దిశా దశ చూపించిన నాయకుడు మహాత్మా గాంధీ




**కరీంనగర్, అక్టోబర్ 3 (నినాదం):** 1947 భారతదేశ స్వాతంత్రం కోసం ఉప్పు సత్యాగ్రహం తో పాటు ఎన్నో నిరసన కార్యక్రమాలు చేపట్టిన మహాత్మా గాంధీ ఈ దేశ ప్రజల సమైక్యత ఐక్యమత్యం కోసం ప్రజలను సంఘటితం చేయడం కోసం శాంతియుతమైన పోరాటాలు ఎన్నో జరిపి వాటన్నిటికీ నాయకత్వం వహించడంతో పాటు ఈ దేశ స్వాతంత్ర ఉద్యమ పోరాటాన్ని ముందుండి నడిపించిన మహా నాయకుడు.. ఈ దేశం పూజ్య మహాత్మా గాంధీ గా నేటికీ గౌరవిస్తున్నది, కానీ దేశ స్వాతంత్ర సంగ్రామంలో ఎక్కడా లేని, ఆర్ఎస్ఎస్ బిజెపి లాంటి వాళ్లు నేడు మహాత్మా గాంధీ ని తక్కువగా చేసి చూపిస్తూ వారి చరిత్రను గొప్పదనాన్ని వక్రీకరిస్తూ దుష్ప్రచారాలు చేస్తున్నారు. భారతదేశానికి దిశా దశా చూపించిన మహాత్ముని త్యాగాలను గుర్తించిన ఎన్నో దేశాలు వారి విగ్రహాలను ఏర్పాటు చేసి స్ఫూర్తిగా భావిస్తారు. ఆ మహానేత ఆశయాలను కొనసాగించడానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఏమైనా మేమంతా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి తాజ్, బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు కొర్వి అరుణ్ కుమార్, నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వెన్నం రజిత రెడ్డి,, విక్టర్, నిహాల్, వంగల విద్యాసాగర్, రూపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బషీర్, షబానా మహమ్మద్, చింతల కిషన్, అహమ్మద్, ఆమీర్, సిరిపురం నాగప్రసాద్,యనమల మంజుల, మాదాసు శ్రీనివాస్, ములకల కవిత, హస్తపురం తిరుమల, భారీ, జ్యోతి రెడ్డి, సిరికొండ శివప్రసాద్, దీకొండ శేఖర్, చాంద్, నదీమ్, జొన్నల రమేష్ సుంకరి గణపతి, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా... మన్నించు..!

**దండ వేయలేదు... దండం పెట్టలేదు..!**




**నినాదం జగిత్యాల ప్రతినిధి:** గాంధీ జయంతిని దసరా మింగేసింది.. సుక్క ముక్క తండ్లాటలో అధికార గణం తరించిపోయారు . కార్యాలయాల్లో గోడకున్న గాంధీ ఫోటోలకు దండలు వేయకుండా దండం పెట్టకుండానే గాంధీ జయంతి గడిచిపోయింది . దసరా రోజే రావాలా అనే అసహనంతో మందు మటన్ సంపాదనలో జయంతి వెళ్ళిపోయింది.. అహింస పాపమని సంవత్సరానికి ఒకరోజు జంతు వద జరగకుండా గాంధీ జయంతి మొక్కుబడిగా కాపాడుతూ వచ్చింది. ఇప్పుడు గాంధీ జయంతి నీ దసరా తొక్కి పట్టి ఊరువాడ తేడా లేకుండా మందు మటన్ తో తెలంగాణ తుకతుక ఉడికింది మత్తులో జోగింది . ఉద్యోగ బాధ్యతల్లో ఉన్న అధికారులు ,ఉద్యోగులు కూడా ఈ ఒక్కసారి కి మమ్మల్ని వదిలేయమని గాంధీజీని వేడుకున్నట్టున్నారు. అందుకే గోడ కున్న గాంధీ గారు టేబుల్ మీదికి రాలేదు. బోసి నవ్వుతూ గోడకే పరిమితమై చూస్తూ ఉండిపోయారు. మందు మటన్ గాంధీ గారికి ఒక వేళ ఇష్టమైనట్లు ఉంటే తెలంగాణలోని అన్ని చౌరస్తాల్లో గాంధీ నిలువెత్తుల చిత్రపటాల తో దసరా ఇంకో లెవెల్ లో ఉండేదని మందు ప్రియులు వెటకారం ఆడుతున్నారు. అహింసనే గాంధీ ఆయుధం. సత్యాగ్రహమే ఆయన నినాదం.. అందుకే మహాత్మా ఈ ఒక్కసారి మమ్మల్ని క్షమించు అంటూనే రూ 330 ఓట్ల మద్యం తాగేశారు. సుక్క ముక్క లో మునిగి తేలినోళ్లకు ఈ కథనం అంకితం..!

## ఇంట్లోకి ప్రవేశించి దాడి.. ముగ్గురిపై కేసు

**జమ్మికుంట, అక్టోబర్ 3 (నినాదం):** మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన కుక్కల లక్ష్మి అనే మహిళ దసరా పండుగ సందర్భంగా మేము ఇంట్లో పండగ చేసుకుంటుంటే వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన నల్లగొని శ్రీధర్ జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామానికి చెందిన సిరిసేటి రాము సిరిసేటి శ్రీనాథ్ అనే వ్యక్తులు మా ఇంట్లోకి ప్రవేశించి దాడి చేశారని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం, గురువారం దసరా పండుగ సందర్భంగా మా ఇంట్లో మేము ఉండి కుటుంబ సభ్యులతో సరదాగా పండగ చేసుకుంటుంటే శ్రీనాథ్ రాము, శ్రీధర్ అనే ముగ్గురు వ్యక్తులు తమ ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి తనపై బండరాళ్లతో దాడి చేశారని అడ్డుగా వచ్చిన ఫిర్యాదు రాదు భర్త ఓదెలు బిడ్డ వనిత అల్లుడు కుమారులను నెట్టివేసి చంపుతామని బెదిరించినట్లు దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

## విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తి అరెస్ట్

**చట్ట వ్యతిరేక పనులు ఎవరు చేసినా సహించేది లేదు...**

**ఇల్లంతకుంట ఎస్ఐ క్రాంతి కుమార్**

**జమ్మికుంట, అక్టోబర్ 3 (నినాదం):** ఇల్లందకుంట మండలంలోని సిరి సేడు గ్రామంలో గురువారం జమ్మి చెట్టు వద్ద విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ పల్లం అశోక్ విధులకు ఆటంకం కలిగిస్తూ దురుసుగా ప్రవర్తించిన సిరిసేడు గ్రామానికి చెందిన రేణు కుంట్ల ప్రవీణ్ పై కానిస్టేబుల్ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ క్రాంతి కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్న సిబ్బంది విధులకు ఆటంకం కలిగించుతూ అమర్యాదగా ప్రవర్తించిన ప్రవీణ్ పై కానిస్టేబుల్ అశోక్ ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. చట్ట వ్యతిరేక పనులు ఎవరు చేసినా సహించేది లేదని ఎస్ఐ క్రాంతి కుమార్ హెచ్చరించారు.



## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ, శాస్త్రీల జయంతి వేడుకలు

**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 3 (నినాదం):** మహాత్మా గాంధీ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రి ల జయంతి సందర్భంగా కాంగ్రెస్ భవన్ లో వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తిలక్ గార్డెన్ వద్ద గల లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహానికి,గాంధీ చౌక్ లోని గాంధీ విగ్రహానికి నుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు కేశ వేణు ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేశ వేణు మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం తీసుకు రావడానికి మహాత్మా గాంధీ ఎంతో కృషి చేయడం జరిగిందని ,ఉప్పు సత్యాగ్రహం వంటి ఎన్నో ఉద్యమాలు చేసి శాంతి, అహింస ద్వారా ఉద్యమాన్ని ముందుక నడిపిన గొప్ప నాయకుడని, స్వాతంత్ర్యం సిద్ధించడంలో ఎంతో మంది మహానుభావులు ఉంటే అందులో మొదటి వరుసలో గాంధీ వున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి రామ్ భూపాల్,జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి,జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సంతోష్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు యాదగిరి,మీసాల సుధాకర్ రావు,బంటు బలరాం, ప్రమోద్, ప్రీతం, వినయ్, సుభాష్ జాదవ్, మెయిన్, సలీం, ముష్న పటేల్ తదితరులు పాల్గొన్నారు.



## మహాత్మా గాంధీ చూపిన అహింస మార్గం స్ఫూర్తిదాయకం

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్, అక్టోబర్ 3(నినాదం):** స్వాతంత్ర ఉద్యమంలో మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గం స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని కలెక్టరేట్ లో మహాత్మా గాంధీ విగ్రహానికి అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర ఉద్యమంలో అహింస, శాంతి మార్గాలతో ఉద్యమించి స్వాతంత్రాన్ని సాధించారని తెలిపారు. మహాత్మా గాంధీ ఆచరించి చూపిన అహింస, శాంతి, సత్యం మార్గాలు అందరికీ ఆచరణీయమని తెలిపారు. మహాత్మా గాంధీ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని, సమాజ సేవ చేసేందుకు ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, కలెక్టర్ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

